

శ్రీ గౌతమ్ పిక్చర్స్
1973
179
వాడే వీడు
నిర్మాత: యన్.రామబ్రహ్మం
దర్శకత్వం: డి.యోగానంద్
రచన-స్క్రీన్‌ప్లే: డి.వి.నరసరాజు బి.ఎ.
సంగీతం: సత్యం

కథా సంగ్రహం:

స్వార్థపరులు ఎప్పుడూ మేకవన్నె పులులే! వాళ్ళు బయట పడరు! అడ్డంపెట్టుకొని వెనకనుంచి నాటకమాడటానికి వాళ్ళకి కొందరు, కీలుబొమ్మలు కావాలి! తమ చెప్పుచేతుల్లో వుండేవాళ్ళని గద్దెనెక్కిస్తే - వెనకనుంచి నాటకమాడి స్వప్రయోజనాలు సాధించ వచ్చునని వాళ్ళ ఆశ!

ఆ గద్దెనెక్కినవాడుగూడా స్వార్థపరుడైతే దొంగలు దొంగలు కలిసి వూళ్ళు పంచుకుంటారు. అలాకాక వాడు నిజాయితీపరుడైతే- గద్దెనెక్కించిన స్వార్థపరుల అటకడుతుంది. మంచివాళ్ళకు మంచి జరుగుతుంది.

ఈ సత్యాన్ని ఆధారం చేసుకొని సరసమధురంగా, సర్వాంగ సుందరంగా జనరంజకంగా నిర్మించిన మనోజ్ఞ చిత్రం!

శ్రీ గౌతమ్ పిక్చర్స్

"వాడే వీడు"

— ౦ —

పాటలు

పాట 1

రచన : శ్రీ దాశరథి   పాడినవారు : పద్మశ్రీ ఘంటసాల,
పి. సుశీల

పల్లవి-అతడు : అటు చల్లని వెలుగుల జాబిలి
ఇటు వెచ్చని చూపుల కోమలి
నా మదిలో కలిగెను అలజడి
కోమలీ! ఓ జాబిలీ! ॥అటు॥

చరణం-అతడు : వేగించే ఒంటరి వేళలో
వణికించే యీ చలిగాలిలో
నా తనువే తడబడు తున్నది
చెలి సాయం కావాలన్నది... ॥అటు॥

చరణం-ఆమె : ఒక ఆడది ఒంటిగ దొరికితే
మగవీరుల కుండే తెగులిదే
నీ గడసరి వగలిక చాలులే
ఊహుఁ లొంగే ఘటమిది కాదులే

ఆమె : అటు చల్లని వెలుగుల జాబిలి
ఇటు వెచ్చని చూపుల కోమలి
నీ మదిలో కలిగెను అలజడి
జాబిలీ! యీ కోమలీ!

చరణం-అతడు : నీ మదిలో సంగతి తెలుసులే
అది దాచాలన్నా దాగదులే

ఆమె , నువు కోసేవన్నీ కోతలే
నీ పాచిక లేవీ పారవులే... ॥అటు॥

పాట 2

రచన : డా॥ సి. నారాయణరెడ్డి　　పాడినవారు : పద్మశ్రీ ఘంటసాల, రమోల

పల్లవి : చీరలేని చిన్నదానా ! ఓ యబ్బ
చిగురాకు వన్నెదానా
చిక్కావే నాచేతికి అమ్మదొంగ
ఎట్టా నిన్నొదిలేది సామిరంగా ॥చీర॥

చరణం : మంచెకాడ నాటిరాతిరి వంచనచేశావే, మరిచావా ?
పోతూ పోతూ నా గుండెల్లో దూసుకుపోయావే, కిల్లాడి.
ఈపూట నీపైట నాచేత చిక్కింది
ఎదురుదెబ్బ తిన్నావే, ఎక్కడికెళతావే.... ॥చీర॥

చరణం : ఉబికే వయసూ ఉసిగొల్పుతుంటే ఊరుకోగలనా ?
దాచిన సొగసూ దాదా అంటుంటే తట్టుకోగలనా ?
నిలువెల్లా నీ వొంపులు గిలిగింతలు పెడుతుంటే
ఓపలేకున్నాను ఓ పిల్లా .. ॥చీర॥

చరణం : కులుకు నడక కోడెనాగు మెలికలాగుంది
కలికి నడుము కొండవాగు మలుపులాగుంది
నీ చూపులో ఏదో చురుకుంది మెరువుందీ
తడిసిన నీ అందంలో లేనిది ఏముంది ? ॥చీర॥

పాట 3

రచన : దేవులపల్లి　　పాడినవారు : సుశీల

పల్లవి : ఎదుటనుంచి కదలను
పదములింక వదలను

కళ్ళకు నా చిన్నతండ్రి
కనిపించే తీరాలి.... ॥ఎదుట॥

చరణం-1 : కల్లగాదు నా కల
కలకానేకాదు నీ దయ
అల్లదిగో, వాని పిలుపు అమ్మా, అమ్మా అంటూ
ఇల్లిదిగో, కన్నకడుపు "రాతండ్రీ" రాఅంటూ... ॥ఎదుట॥

చరణ -2 : ఎండా వానల తిరిగి ఎంత బెదిరి పోయాడో
తిండీ తిప్పలు లేక ఎంత నలిగి పోయాడో
అదుముకొని నా గుండెకు పదిలంగా దాచుకొని
కదలనీను నా బిడ్డను ఇహ నా చేతులనుండి... ॥ఎదుట॥

చరణం-3 : తల్లి మనసు నీకు తెలియదా, తల్లుల
తల్లివి, నా పాలిపాల వెల్లివి గాదా
అదుగో, అవునంటూ ఆ చల్లని చూపు
అదుగో, నన్నాదుకునే అభయహస్తము — ॥ఎదుట॥

పాట 4

రచన : శ్రీ దేవులపల్లి పాడినవారు : పి. సుశీల, ఎస్. జానకి,
అండ్ ఘంటసాల

చెల్లి : నేటికి మళ్ళీ మా యింటో ఎంచక్కా పండుగా
ఏటేటా నూరేళ్ళూ మళ్ళీ మళ్ళీ పండుగా —
తల్లి : తొలిదీపం వెలిగించిన రోజు
ఇలవేలుపు దిగివచ్చిన రోజు ॥నేటికి॥

చెల్లి : ముంగిట్లో మందారం మురిసి మురిసి నవ్వింది
తల్లి : నట్టింట్లో యీ మోడు తిరిగి చిగురు తొడిగింది
నినుచూసి నన్నుచూసి మనభాగ్యం చూసిచూసి- ॥నేటికి॥

కొడుకు : ఇన్నాళ్ళకు కనుగొన్నాను
కన్నతల్లి కారుణ్యం
మా చిన్నిచెల్లి అనురాగం
యీ గుడిలో దివ్వెగనైనా
యీ గూటిలో గువ్వగనైనా
ఇల్లువిడిచి పోలేను —
యీ వరము వదులుకోలేను — ॥నేటికి॥

పాట 5

రచన : డా॥ సి. నారాయణరెడ్డి
పాడినవారు : పద్మశ్రీ ఘంటసాల, సుశీల

పల్లవి-అతడు : వయసే ఒక పాఠం
వలపే ఒక పాఠం
గురువు చెప్పినది ప్రకృతి నేర్పేది
అదియే ప్రేమ పాఠం... ॥వయసే॥

చరణం-1 ఆమె : కొమ్మలపైని గువ్వల జంటకు
గుస గుస లెవ్వరు నేర్పారు
సరదా లెరిగిన యీ దొరగారికి
సరసాలెవ్వరు నేర్పేరు— ॥వయసే॥

చరణం-2 అతడు : నీ కాటుక కన్నుల మాటున దాగిన
కమ్మని గాథలు చదివాను

నీ మూగపెదవుల కదలికలోన
మేఘ సందేశం విన్నాను – ॥వయసే॥

చరణం-3 ఆమె : వలపు రీతులూ మనసులోతులూ
తెలుపలేవు ఏ గ్రంథాలు...
అతడు : ప్రణయమూర్తుల, అనుభవాలే
మరువలేని ప్రబంధాలు – ॥వయసే॥

పాట 6

రచన : శ్రీ కొసరాజు పాడినవారు : యస్. జానకి

పల్లవి : ఏమికావాలోయ్ నీకు
ఏది కావాలోయ్–
మనసుకు హాయి కావాలా?
మత్తులో చిత్తు చెయ్యాలా...? ॥ఏమి॥

చరణం-1 : ఇంద్రుడు నిత్యము రంభా ఊర్వశి
నాట్యంతో గుమ్మయ్యాడోయ్–
చంద్రుడు సైతం తార చూపులతో
గురువుకునామం పెట్టాడోయ్–
కాంతదాసులూ కానివారూ
ఏ యుగమందున ఎవ్వరూ లేరూ– ॥ఏమి॥

చరణం-2 : మహామహా మునులందరు గూడ
మగువలపొందు కోరారోయ్
తపస్సు గంగలో లిపారోయ్
ఇనప కచ్చడాల్ విప్పారోయ్
ఇదే స్వర్గమని చెప్పారోయ్– ॥ఏమి॥

పాట 7

రచన : శ్రీ కొసరాజు పాడినవారు : యస్. పి. బాల సుబ్రహ్మణ్యం, వసంత

పల్లవి : లవ్‌లోనే ఉందిలే లోకమంతా
అది లేకపోతే చీకటిలే జీవితమంతా ॥లవ్॥

చరణం-1 : ఆకలి కొలికై అంగలార్చు నిరు
పేదలో వుంది లవ్
ఐశ్వర్యంతో విర్రవీగు దొర
బాబులో వుంది లవ్...
ఇది 'లావ్' లో వున్న మహత్తు
ఇందులో వుంది గమ్మత్తు
ఆ మోజు మనసులో పడ్డది అంటే-
ఎంతవాడయినా గల్లంతు। ॥లవ్॥

చరణం-2 : అందగత్తె నాట్యంచేస్తే
ఔనని మెచ్చని వారు
హంసలాగ అడుగులు వేస్తే
అహా అని తలవూపని వారు
వాలుగంటి హొయలు జూచి
'ఓహో' యని ఊగని వారు
సృష్టిలోనే లేరు - ఇది ఎవ్వరు కాదనలేరు- ॥లవ్॥

పాట 8

రచన : శ్రీ కొసరాజు పాడినవారు : యస్. పి. బాల సుబ్రహ్మణ్యం, వసంత

పల్లవి : హరేరామ హరేరామ ఆగండీ కాస్తఆగండీ।
ఎందుకైన మంచిదండి పంచాంగం చూచుకోండి।
॥హరే రామ॥

అతడు : హరేకృష్ణ హరేకృష్ణ ఆగలేనే।
ఆగలేనే। నే-ఆగలేనే।
గ్రహాలన్ని బాగున్నయ్ కాద-బోకే పిల్లా।
॥హరే కృష్ణ॥

ఆమె : నాచేతికూడు తినడమంటె తప్పయ్యిందా।
చీకటి తప్పుకుమాత్రం మనసయ్యిందా।

అతడు : అలవాటున పడ్డప్రాణ మూరకుండదే
ఆచారం ఇందు కేమి అడ్డురాదే ॥హరే కృష్ణ॥

ఆమె : సంతానంరేఖనీకు లేదన్నారూ
ఎంతగింజుకొన్న లాభముండ దన్నారు

అతడు : నాసంగతలావుంచు నీకు వుందన్నారూ।
నువ్-ఊఅంటే తప్పక నెలతప్పు నన్నారూ!
॥హరే కృష్ణ-హరేరామ॥

ఆమె : మడీ గిడీ ఆర్భాటం ఏమయ్యిందీ।
నీ శుద్ధంతా ఏడ చట్టుబండలయ్యిందీ,

అతడు : ఒక్కకాయకాపై ఇల్లు నిలబడుతుందే।
నువ్ తగవులాడి బిగువుచేసె సమయంగాదె।
॥హరేరామ-హరే కృష్ణ॥

... శుభం .

సాంకేతిక నిపుణులు

కథ, మాటలు, చిత్రానుకరణ : డి. వి. నరసరాజు బి. ఏ.

పాటలు : దేవులపల్లి, డా॥ సి. నారాయణరెడ్డి,
కొసరాజు, దాశరధి

నేపథ్యం : పద్మశ్రీ ఘంటసాల, సుశీల, జానకి, వసంత,
యస్. పి. బాలసుబ్రహ్మణ్యం

సంగీతం : సత్యం

కళ : యస్. క్రిష్ణారావు

ఫొటోగ్రఫీ : యస్. యస్. లాల్

స్టిలు్స : ఆర్. నాగరాజారావ్

కూర్పు : బి. కందస్వామి

దుస్తులు : యం. కామేశ్వరరావు

అసోసియేట్ డైరెక్టర్ : యన్. గోపాలక్రిష్ణ, బి. యస్‌సి.,

ప్రొడక్షన్ కంట్రోలర్ : యం. వెంకటరత్నం

నిర్మాత : యస్. రామబ్రహ్మం

దర్శకత్వం : డి. యోగానంద్

తారాగణం

పద్మశ్రీ, నటరత్న యన్. టి. రామారావు

నాగభూషణం, పద్మనాభం, మిక్కిలినేని,

అల్లు రామలింగయ్య, క్రిష్ణంరాజు,

రమణారెడ్డి

మరియు

మాస్టర్ మాచిరాజు మోహన్‌కృష్ణ

మంజుల, పండరీబాయి, కీ॥ శే॥ లీలారాణి,

హేమలత, నాగరత్నం, బృందావన చౌదరి

డిస్ట్రిబ్యూటర్సు

ఆంధ్ర : గౌతమి పిక్చర్సు

నైజామ్ : శ్రీ నేషనల్ ఆర్టు పిక్చర్సు

సీడెడ్ : బసవరాజు కంబైన్సు